
సూర్య
www.suryaa.com

# ప్రజ్ఞ

suryaapragnamagazine@gmail.com

బుధవారం 16 జులై 2025

పేజీలు 8



ప్రాచీన భారతదేశ చరిత్ర




# ప్రధాని మోదీ ఐదు దేశాల పర్యటన


జనరల్ స్టడీస్ ★ క్విజ్ ★ Reasoning




ఎకానమి

ప్రజ్ఞ సంచిక కోసం

క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి




జాగ్రఫీ




బయాలజి

సూర్య

బుధవారం | జులై 16 | 2025

APPSC,TGPSC JL/DL/Group 2 Exams Special

# ప్రాచీన భారతదేశ చరిత్ర

**1.** నిగ్రిటోలకు సమీప సామ్యం కలిగినవారు ఎవరు?
1. బిండిబోలు 2. నాగాలు
3. అండమానీలు 4. లంబాడీలు

**2.** క్రింది వానిలో శిల్ప సాంకేతిక, పరిజ్ఞానాభివృద్ధి అనే 3 దశలకు ప్రసిద్ధ ఉదాహరణ?
1. తొలత ఆహారాన్వేషణ ఆ మధ్యలో సంచార జీవనం, చివరకు స్థిర జీవనం
2. తొలత గొడ్డలి మధ్యలో గోకుడురాయి చివరలో గులకరాయి
3. మొదట్లో మొరటుగా, మధ్యలో సూక్ష్మంగా చివరకు నునుపు, పదునుగా
4. మొదట్లో పెద్ద పెద్ద రాళ్ళు, మధ్యలో మరికొంచెం పెద్దరాళ్ళు, చివరలో చిన్నరాళ్ళు

**3.** ఈక్రింది వానిలో సింధూ త్రవ్వకాలతో సంబంధం లేని పేరేది?
1. మార్టీమన్ వీలర్ 2. వీలర్ ఛైల్డ్
3. గార్డెన్ ఛైల్డ్ 4. దీక్షిత్

**4.** ఈ క్రింది వానిలో సింధూ త్రవ్వకాలతో సంబంధం లేని పేరేది?
1. రాణగుండాయి 2. ఝూకం
3. అమ్రి 4. లోథాల్

**5.** ప్రాచీన శిలాయుగపు పరిశ్రమలో భాగంగా అత్యధిక రాతి పెచ్చులు పరిశ్రమ బయల్పడిన ప్రాంతం ఏది?
1. భిల్లసుర్గం
2. అత్తిరామపక్కం
3. కర్తార్‌లయర్ లోయ
4. మరాటాలోని నెవసా

**6.** 2,400 సంవత్సర కాలం నాటిదీను, ఎర్రమట్టి కుండలు, పచ్చి ఇటుకలను వాడిన ప్రాంతం ఏది?
1. బుర్జహం 2. బిల్లసుర్గం
3. సోన్ 4. సింధు

**7.** ఈ క్రింది వానిలో భిన్నమయిన దానిని గుర్తించండి?
1. పయ్యం పల్లి 2. లేఖానియా
3. భీర్‌భనపూర్ 4. పంచమర్హి

**8.** ఈ క్రింది ప్రదేశాలలో ఎక్కడ కంచు ఖడ్గం లభించింది?
1. కల్లూర్ 2. హల్లూరు
3. సంగనకల్లు 4. కల్లికట

**9.** ఈ క్రింది ప్రదేశాలలో భిన్నమయిన దానిని గుర్తించండి?
1. హరప్పా
2. మొహంజదారో 3. చన్హుదారో
4. కాళీబంగన్

**10.** సింధూ నాగరికతలో ఎక్కడ కంచు ఖడ్గం లభించింది?
1. హరప్పా 2. మొహంజదారో
3. లోథాల్ 4. రూపార్

**11.** రాగి ముద్దలు లభించిన సింధూ ప్రాంతం ఏది?
1. లోథాల్ 2. అలంఘీర్‌పూర్
3. రంగపూర్ 4. అమ్రి

**12.** కంచు ఏ రెండు లోహాల మిశ్రమం?
1. రాగి, సీసం
2. రాగి, తగరం 3. తగరం, గంధకం
4. రాగి, అభ్రకం

**13.** పూసల తయారీ పరిశ్రమ అత్యధికంగా బయల్పడిన ప్రాంతాలు ఏవి?
1. చన్హుదారో – రూపార్
2. లోథాల్ – కాళీబంగన్
3. చన్హుదారో – లోథాల్
4. అమ్రి – కాళీబంగన్

**14.** సింధూ నాగరికత, వాసులకు పశ్చిమ భారత్, గుజరాత్, మహారాష్ట్ర నుండి లభించిన రాయి ఏది?
1. టర్క్వాయిస్ 2. అమెథిస్ట్
3. కార్నీలియన్ 4. అగెట్
5. పైవన్నీ

**15.** ఈ క్రింది వానిలో నిప్పు పుట్టడానికి కారణమయిన రాయిగా చెప్పబడుతుంది?
1. నూరుడురాయి 2. క్వార్ట్జైజ్
3. చెకుముకి 4. అమెథిస్ట్

**16.** మానవుడు జంతువులను తొలిగా మచ్చిక చేసాడు. కాగా ఆ మచ్చిక తొలిగా దేనికి చేసాడు?
1. వ్యవసాయానికి 2. వేటకోసం
3. రవాణాకోసం 4. పాలకోసం



**17.** సింధూ నాగరికతకి సంబంధించిన అంశంలో ఇది నిజం కాదు?
1. ప్రతి ఇంటికి విశాల పెరడు ఉంది.
2. గోడలు చాలా మందంగా ఉన్నాయి.
3. కిటికీలు తక్కువ
4. మురుగునీరు పోవటానికి మట్టిగొట్టాలను మాత్రమే వాడారు.

**18.** సింధూ నాగరికతను చెందిన నృత్య బాలిక విషయంలో నిజం కానిది?
1. ఈమె హస్తాలు దీర్ఘములు
2. ఒక హస్తం దీర్ఘముగాను, మరోహస్తం పొట్టిగా ఉంది.
3. ఈమె యువతి
4. ఈమె రాగి, తగరంతో చేయబడింది.

**19.** సింధూ నిర్మాణాలన్నింటిలో కెల్లా గీటురాయిగా నిలిచినది ఏది?
1. ధాన్యాగారం
2. స్నానవాటిక 3. పట్టణ నిర్మాణం
4. ఓడరేవు నిర్మాణం

**20.** ఈ క్రింది వానిలో సింధూ వాసులు పండించిన ఖరీఫ్ పంట ఏది?
1. బార్లీ 2. గోధుమ
3. పత్తి 4. వరి

**21.** కాల్చిన కుండల పరిశ్రమ సింధూ తవ్వకాలలో బయల్పడిన ప్రదేశం ఏది?
1. మొహంజదారో 2. హరప్పా
3. లోథాల్ 4. కాళీబంగన్

**22.** సింధూ నాగరికతా ప్రదేశాలన్నింటిలోకెల్లా క్రమేపీ క్రమక్షయం పొందిన ప్రాంతం ఏది?
1. బన్వాలి
2. హరప్పా 3. సుక్తాంజెర్
4. మొహంజదారో

**23.** సింధూ నాగరికత నిర్మాతలు ద్రవిడులే అని ధృవీకరించిన వారు?
1. వీలర్ 2. ఛైల్డ్
3. ముజుందార్ 4. అయ్యప్పన్

**24.** మేకను బలి ఇస్తోన్న అమ్మతల్లి ముద్రిక బయల్పడిన సింధూ ప్రదేశం ఏది?
1. మొహంజదారో
2. చన్హుదారో 3. హరప్పా
4. లోథాల్

**25.** ముద్రికల తయారీలో కల అతిపెద్ద పరిశ్రమ బయల్పడిన సింధూ ప్రాంతం ఏది?
1. లోథాల్ 2. రూపాల్
3. చన్హుదారో 4. రంగపూర్

**26.** సింధూ సంస్కృతికి చెంది, ఈ క్రింది రేవు పట్టణం కానిది?
1. సర్కటోదా 2. సుక్తాంజెర్
3. మక్రాన్ 4. సోత్కాకో

**27.** పత్తిని విరివిగా పండించింది సింధూ వాసులు కాగా సింతన్ అని పిలిచినది ఎవరు?
1. రోమన్‌లు 2. గ్రీకులు
3. మెసపటోమియన్లు
4. ఈజిప్షియన్‌లు

**28.** సింధూ లిపి ఎక్కువగా రాయబడినదిగా చెపుతున్న రాయి రంగు ఏది?
1. పింక్ 2. ఎల్లో
3. రెడ్ 4. బ్లూ

**29.** సింధూ లిపి రాయబడినదిగా చెపుతున్న రాయి రంగు ఏది?
1. ఎరుపు మాత్రమే
2. కొన్ని ఎరుపు మరికొన్ని నలుపు
3. అన్ని నలుపు
4. కొన్ని నలుపు

**30.** ఛాల్కోలితిక్ కల్చర్ అనగా ఏది?
1. రాగి, రాతిని వాడే కాలం
2. రాగి, రాతి, కంచు వాడిన కాలం
3. రాగిని మాత్రమే వాడిన కాలం
4. రాగి, రాతిని కాక ఇనుము వాడిన కాలం

**31.** సింధూ సంస్కృతిలో నివసించిన జనాలలో వీరు లేరు?
1. మెడిటేరియన్లు
2. ఆస్ట్రలాయిడ్‌లు 3. అల్పైన్‌లు
4. కాకసాయిడ్‌లు

**32.** సింధూ సంస్కృతికి సంబంధించిన ఆయుధం ఇది కాదు?
1. చిరుకత్తి 2. బాణం
3. గద 4. రంపం

**33.** నిప్పును కనుగొనడం వల్ల మానవుడికి లభించిన లాభం ఏది?
1. అతని జీవితంలో వెలుగు
2. వాతావరణం నుండి రక్షణ
3. జంతువుల నుండి అధిగమనం
4. ఈ మార్పులన్నీ

**34.** భారతదేశపు ఎల్లలు చెపుతూ 'భరతవర్షమని' తొలత సంబోధించినది?
1. వాయుపురాణం
2. విష్ణుపురాణం
3. స్కంధ పురాణం
4. మత్స్య పురాణం

**35.** సింధూ వాసులు వ్యవసాయం కోసం ఎక్కువగా ఆధారపడిన వనరు ఏది?
1. కాలువ 2. వరద
3. రిజర్వాయర్ 4. చెరువులు

**36.** భోగజ్‌కోయి శాసనంలో పేర్కొనబడని దేవుడు ఎవరు?
1. మిత్ర 2. కృష్ణ
3. బ్రహ్మ 4. అగ్ని

**37.** గ్రీకు, లాటిన్, సంస్కృత, పారశీక, జర్మన్, ఇంగ్లీష్, లిథు వేనియన్ భాషలన్నీ ఒక్కటే అని చెప్పినది?
1. జేమ్స్ ప్రిన్సెప్ 2. విలియం జోన్స్
3. మార్షల్ 4. కన్నింగ్ హామ్

**38.** ఈ క్రింది వానిలో భిన్నమయినది?
1. రాబర్ట్ బ్రూస్‌ఫూట్
2. థాంప్సన్ 3. గగోయత్
4. అయ్యప్పన్

**39.** నియాండర్తల్ మానవుడి కన్నా తెలివైన క్రోమాగ్నన్ మనిషి పుట్టిల్లేది?
1. జర్మనీ 2. బ్రిటన్
3. దక్షిణాఫ్రికా 4. ఫ్రాన్స్

**40.** ఆఫ్రికా ఖండంలో పుట్టిన మానవుడు వరుసగా ఏవి ఖండాలను చేరుకున్నాడు?
1. అమెరికా, యూరప్, ఆసియా
2. ఆసియా, అమెరికా, యూరప్
3. ఆసియా, యూరప్, అమెరికా
4. యూరప్, అమెరికా, ఆసియా

**జవాబులు :**

1)3, 2)3, 3)2, 4)1, 5)4, 6)1, 7)1, 8)1, 9)4, 10)1, 11)1, 12)2, 13)3, 14)5, 15)3, 16)2, 17)4, 18)2, 19)2, 20)3, 21)2, 22)1, 23)3, 24)3, 25)3, 26)4, 27)2, 28)1, 29)2, 30)1, 31)4, 32)4, 33)4, 34)2, 35)2, 36)2, 37)2, 38)4, 39)2, 40)3



హిస్టరీ రఫీసార్
అసిస్టెంట్ ప్రొఫెసర్
సెల్: 9848827238



# ప్రధాని మోదీ ఐదు దేశాల పర్యటన

**భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ జులై 2 నుంచి 9వ తేదీల మధ్య ఐదు దేశాల్లో 8 రోజులు పర్యటించారు. గత 11 ఏళ్లలో మోదీ సుదీర్ఘ దౌత్య పర్యటనల్లో ఇదొకటి. ఈ పర్యటనలో భాగంగా బ్రెజిల్‌లో నిర్వహించిన బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సులో పాల్గొన్నారు. ఘనా, ట్రినిడాడ్ అండ్ టొబాగో, అర్జెంటీనా, నమీబియా దేశాలను మోదీ సందర్శించారు. ఈ వివరాలను తెలుసుకుందాం.....**

తన 8 రోజుల పర్యటనలో ప్రధాని మోదీ అరుదైన ఖనిజాలు, ఉగ్రవాద నిరోధక సహకారం మరియు దక్షిణ-దక్షిణ సహకారం వంటి కీలకమైన అంశాలపై విస్తృత శ్రేణి చర్చలు జరిపారు. ఈ పర్యటన ద్వారా ప్రధాన మంత్రి మోదీ భారతదేశాన్ని గ్లోబల్ సౌత్ నాయకత్వంలో ముందుకు తీసుకెళ్లే దిశగా కీలక అడుగులు వేశారు. ప్రతి దేశంలో ఆర్థిక, సాంకేతిక, రక్షణ, సాంస్కృతిక సంబంధాలు బలోపేతం అయ్యాయి.

**ఘనా**

ఈ పర్యటనలో భాగంగా నరేంద్ర మోదీ జులై 2,3 తేదీల్లో మోదీ పశ్చిమ ఆఫ్రికా దేశమైన ఘనాలో పర్యటించారు. మూడు దశాబ్దాల తర్వాత ఘనా దేశంలో భారత ప్రధాని పర్యటించడం ఇదే ప్రథమం. ఘనా అధ్యక్షుడు జాన్ డ్రమానీ మహమ స్వయంగా విమానాశ్రయానికి వచ్చి మోదీని ఆత్మీయంగా స్వాగతించడం విశేషం. ఘనా అధ్యక్షుడు జాన్ డ్రమానీ మహమతో ప్రధాని మోది ద్వైపాక్షిక చర్చలు జరిపారు. భేటీ అనంతరం రెండు దేశాల మధ్య నాలుగు ఒప్పందాలు కుదిరాయి. ఇరు దేశాల మధ్య సమగ్ర భాగస్వా మ్యానికి పెంచడానికి ఇద్దరు నాయకులు అంగీకరించారు.

ఉభయ దేశాల మధ్య ద్వైపాక్షిక సహకారాన్ని విస్తృత స్థాయి భాగస్వామ్యంగా మార్చాలని నిర్ణయించినట్లు ప్రధాని మోదీ తెలిపారు. ఆర్థిక అభివృద్ధి, రక్షణ, సముద్ర భద్రత, ఇంధనం మరియు కీలకమైన ఖనిజాలలో సహకారానికి సంబంధించిన కొత్త రంగాలను అన్వేషించడానికి మరియు ప్రస్తుత భాగస్వామ్యాన్ని సమీక్షించడానికి చర్చలు జరిగాయి. ఘనా అధ్యక్షుడు జాన్ డ్రమానీ మహామా ఘనా దేశ అత్యున్నత పురస్కారం 'ది ఆఫీసర్ ఆఫ్ ది ఆర్డర్ ఆఫ్ ది స్టార్ ఆఫ్ ఘనా' ను ప్రధాని మోదీకి ప్రదానం చేశారు.

ఘనా వివరాలు

| | |
|---|---|
| అధ్యక్షులు | జాన్ డ్రమానీ మహామా |
| అధికారిక పేరు | ఘనా రిపబ్లిక్ |
| ప్రాంతం | పశ్చిమ ఆఫ్రికా |
| ప్రభుత్వ రూపం | రాజ్యాంగ ప్రజాస్వామ్యం |
| రాజధాని | అక్రా |
| అధికారిక భాష | ఇంగ్లీష్ |
| కరెన్సీ | సెడి |
| స్వాతంత్ర్యం | 1957 మార్చి 6న యునైటెడ్ కింగ్‌డమ్ నుండి |

**ట్రినిడాడ్ అండ్ టొబా గో**

ఘనా తర్వాత 3, 4 తేదీల్లో ప్రధాని ట్రినిడాడ్ అండ్ టొబాగోలో పర్యటించారు. 1999 తర్వాత ఈ దేశంలో భారత ప్రధాని పర్యటించడం ఇదే తొలిసారి. ట్రినిడాడ్ అండ్ టొబాగోలో మోదీ ఆ దేశ అధ్యక్షుడు క్రిస్టిన్ కార్లా కంగాలూతోపాటు ప్రధాని కమ్లా పర్సాద్ బిస్సెస్సార్తో సంప్రదింపులు జరిపారు. రక్షణ, వ్యవసాయం, గనులు, చమురు, పునరుత్పాదక ఇంధనం, వాణిజ్యం, పెట్టుబడుల రంగాల్లో ఇరు దేశాల భాగస్వామ్యాన్ని మరింత పెంపొందించే అంశంపై చర్చలు జరిపారు. అయోధ్యలోని సరయూనదీ జలాలు, రామమందిరం ప్రతిమ, మహాకుంభమేళా జలాలను ట్రినిడాడ్ అండ్ టొబాగో ప్రధాని కమ్లా పర్సాద్-బిసెసరకు మోదీ అందజేశారు. కమ్లా పర్సాద్-బిసెసరా గతంలో 2010 -15 వరకు ఈ దేశానికి తొలి మహిళా ప్రధానిగా పని చేశారు. 1999 తర్వాత ట్రినిడాడ్ అండ్ టొబాగోలో భారత ప్రధాని నరేంద్ర మోడీకి తొలి ద్వైపాక్షిక పర్యటన



పోటీ పరీక్షల ప్రత్యేకం
APPSC, TGPSC Group-1, 2, DSC Police Exams
## కరెంట్ అఫైర్స్

ఇదే. ప్రధాని కమ్లా పర్సాద్-బిసెసర్ పూర్వీకులు బిహార్ రాష్ట్రం నుంచే వచ్చారని గుర్తుచేశారు. భారతీయులు ఆమెను బిహార్ ముద్దుబిడ్డగా పరిగణిస్తుంటారని చెప్పారు. ట్రినిడాడ్ అండ్ టొబాగో అధ్యక్షురాలు క్రిస్టెన్ కర్లా కంగలూ పూర్వీకులు తమిళనాడుకు చెందినవారే. ఈ ఆత్మీయ భేటీలో ట్రినిడాడ్ అండ్ టొబాగో ప్రధానమంత్రి కమ్లా పర్సాద్-బిసెసర్ కూడా పాల్గొన్నారు. మరోవైపు ద్వైపాక్షిక చర్చల్లో భాగంగా మౌలిక, ఔషధ సహా వివిధ రంగాల్లో పరస్పరం సహకరించుకునేందుకు ట్రినిడాడ్ అండ్ టొబాగో-భారత్ ప్రధానులు నిర్ణయించారు. ఇందులో భాగంగా ఇరు దేశాలు ఆరు ఒప్పందాలను కుదుర్చుకున్నాయి.

ట్రినిడాడ్ అండ్ టొబాగో పార్లమెంట్ సంయుక్త సమావేశంలో ప్రధాని నరేంద్ర మోది మాట్లాడుతూ ఉగ్రవాదానికి మానవాళికి శత్రువుగా మారిందని, దానికి ఎట్టి పరిస్థితుల్లోనూ ఎవరూ ఆశ్రయం ఇవ్వొద్దని అన్నారు. ఉగ్రవాదాన్ని కలిసికట్టుగా ఎదిరించాలని ప్రపంచ దేశాలకు పిలుపునిచ్చారు. ట్రినిడాడ్ అండ్ టొబాగో తమకు అత్యంత ప్రాధాన్యత కలిగిన దేశమని వెల్లడించారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా తాము సాగిస్తున్న పోరాటానికి ఈ దేశం మద్దతిస్తోందని, అందుకు కృతజ్ఞతలు తెలియ జేస్తున్నామని పేర్కొన్నారు. మరోవైపు ట్రినిడాడ్ అండ్ టొబాగో ప్రభుత్వం తమ అత్యున్నత పురస్కారం 'ద ఆర్డర్ ఆఫ్ ద రిపబ్లిక్ ఆఫ్ ట్రినిడాడ్ అండ్ టొబాగో' తో నరేంద్ర మోదీని సత్కరించింది. ఈ పర్యటన సందర్భంగా, కరేబియన్ దేశంలోని ఆరవ తరం భారతీయ ప్రవాసులకు ఓవర్సీస్ సిటిజన్‌షిప్ ఆఫ్ ఇండియా (OCI) కార్డులను ఇప్పుడు జారీ చేయనున్నట్లు భారతదేశం ప్రకటించింది.

**ఘనా సంక్షిప్త వివరాలు**

| | |
|---|---|
| అధ్యక్షురాలు | క్రిస్టెన్ కర్లా కంగలూ (ప్రసుతం) |
| ప్రధాని | కమ్లా పర్సాద్-బిసెసం |
| రాజధాని | పోర్ట్ ఆఫ్ స్పెయిన్ |
| అధికార భాష | ఇంగ్లీసు |
| కరెన్సీ | ట్రినిడాడ్ అండ్ టొబాగో డాలర్ |
| స్వాతంత్ర్యం | 1962 ఆగస్ట్ 31న యునైటెడ్ కింగ్ డమ్ నుండి స్వాతంత్ర్యం పొందింది. |

**అర్జెంటీనా**

ఐదు దేశాల పర్యటనలో మూడో దశగా జూలై 4-5 తేదీలలో ప్రధాని మోదీ అర్జెంటీనాకు వెళ్లారు. నాటి ప్రధాని శ్రీమతి ఇందిర గాంధీ పర్యటించిన తరవాత దాదాపు గత 57 ఏళ్లలో తర్వాత దక్షిణ అమెరికా దేశమైన అర్జెంటీనాలో పర్యటించిన భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడి చేసిన తొలి స్వతంత్ర ద్వైపాక్షిక పర్యటన ఇది. లిథియం, రక్షణ, వ్యవసాయం, మైనింగ్, ఇంధనం, వాణిజ్యం, అంతకరిక్షం మరియు పెట్టుబడులలో సహకారాన్ని, ఫార్మా స్యూటికల్స్, క్రీడలు తదితర రంగాల్లో ఇరు దేశాలు కలిసి పని చేయడానికి అవకాశం ఉందని అబిప్రాయపడ్డారు. ఇరు దేశాల మధ్య సంబంధాలను బలోపేతం చేయడానికి ఆయన అధ్యక్షుడు జేవియర్ మిలేతో చర్చలు జరిపారు. ద్వైపాక్షిక వాణిజ్య, పరిశోధన సహాకారం అభివృద్ధి దిశగా ఒప్పందాలు జరిగాయి. ఈ పర్యటన ఉత్పాదకమని అభివర్ణించిన ప్రధాని మోదీ, ఈ చర్చలు భారతదేశం-అర్జెంటీనా సంబంధాలను మరింతగా పెంచుకోవడానికి సహాయపడతాయని అన్నారు. బ్యూనస్ ఎయిర్స్ నగర అధిపతి జార్జ్ మాక్రీ ఆయనకు 'బ్యూనస్ ఎయిర్స్ నగరానికి కీ' ని కూడా అందజేశారు. భారత ప్రధాని అర్జెంటీనా అధ్యక్షుడు జేవియర్ మిలీతో సమావేశం అనంతరం మోదీ 'ఎక్స్'లో పోస్టుచేశారు. ఒక దేశానికి చెందిన వ్యవసాయ ఉత్పత్తులను మరో దేశంలో ప్రజలకు సులువుగా అందుబాటు లోకి తీసుకు రావాలన్నారు. దీనివల్ల ఇరుదేశాల రైతులకు లబ్ధి చేకూరుతుందని వారు అంగీకరించారు. ఇందుకోసం జాయింట్ వర్కింగ్ గ్రూప్ ఏర్పాటు చేయాలని, ఆ దిశగా సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని నిర్ణయించారు.

అర్జెంటీనాకు చేరుకున్న తరవాత ప్రధాని మోదీకి బ్యూనస్ ఎయిర్స్‌లోని ఎజీజా ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టులో అధికారులతోపాటు ప్రవాస భారతీయులు ఘన స్వాగతం పలికారు. అనంతరం అర్జెంటీనా నేషనల్ హీరో 'జనరల్ జోస్ డి శాన్ మార్టిన్' స్మారకం వద్ద మోదీ నివాళులర్పించారు. భారత్-అర్జెంటీనా మధ్య దశాబ్దాలుగా చక్కటి మైత్రి కొనసాగుతోంది. 2019లో అప్పటి అర్జెంటీనా అధ్యక్షుడు మారిసియో మాక్రీ ఇండియాలో పర్యటించారు. ఆ సమయంలో భారత్, అర్జెంటీనా మధ్య సంబంధాలను వ్యూహాత్మక భాగస్వామ్యం స్థాయికి పెంచారు. వాణిజ్యం, రక్షణ, అరుదైన ఖనిజాలు, చమురు, గ్యాస్, అణు ఇంధనం, వ్యవసాయం, సాంస్కృతికం, టెక్నాలజీ వంటి రంగాల్లో రెండు దేశాలు కలిసి పని చేస్తున్నాయి. పలు అవగాహనా ఒప్పందాలు కుదుర్చుకున్నాయి. పరస్పరం సహకరించుకుంటున్నాయి.

**అర్జెంటీనా వివరాలు**

| | |
|---|---|
| అధికారిక పేరు | అర్జెంటీనా గణరాజ్యం (Argentine Republic) |
| అధికార భాష | స్పానిష్. |
| కరెన్సీ | అర్జెంటీనా పెసో |
| ప్రభుత్వ రూపం | ఫెడరల్ అధ్యక్ష గణతంత్రం. |
| అధ్యక్షుడు | జేవియర్ మిలే (ప్రస్తుతం) |
| స్వాతంత్ర్యం | 1816 జూలై 9న స్పెయిన్ నుండి స్వాతంత్ర్యం పొందింది. |

**బ్రెజిల్**

ప్రధానమంత్రి మోదీ పర్యటనలో నాల్గవ దశలో, జూలై 6 నుండి 7 వరకు బ్రెజిల్‌లోని రియో డి జనీరోలో జరిగిన 17వ బ్రిక్స్ శిఖరాగ్ర సమావేశానికి హాజరయ్యారు. ఆయన బ్రెజిల్ దేశాన్ని అధికారికంగా సందర్శించడం ఇది నాలుగోసారి. ఆ తర్వాత ఆయన బ్రెజిల్ రాజధాని బ్రెసిలియాకు అధికారిక పర్యటనకు వెళ్లి అధ్యక్షుడు లూయిజ్ ఇనాసియో లూలా డ సిల్వాతో ద్వైపాక్షిక చర్చలు జరిపారు. వాణిజ్యం, రక్షణ, శక్తి, అంతరిక్షం, సాంకేతికత, వ్యవసాయం, ఆరోగ్యం మరియు ప్రజల మధ్య మార్పిడి వంటి రంగాలలో భారతదేశం మరియు బ్రెజిల్ మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని విస్తరించే మార్గాలను ఇద్దరు నాయకులు చర్చించారు. ఈ పర్యటన సందర్భంగా అధ్యక్షుడు లూలా ప్రధానమంత్రి మోడీకి బ్రెజిల్ యొక్క అత్యున్నత పౌర గౌరవం 'ది గ్రాండ్ కాలర్ ఆఫ్ ది నేషనల్ ఆర్డర్ ఆఫ్ ది సదరన్ క్రాస్' ను ప్రదానం చేశారు.

**బ్రెజిల్ వివరాలు**

| | |
|---|---|
| అధికారిక పేరు | బ్రెజిల్ సమాఖ్య గణతంత్రం (Federative Republic of Brazil) |
| అధికార భాష | పోర్చుగీస్ (ప్రపంచంలో పోర్చుగీస్‌ను అధికార భాషగా కలిగిన అతిపెద్ద దేశం) |
| కరెన్సీ | బ్రెజిలియన్ రియల్ (BRL) |
| ప్రభుత్వ రూపం | ఫెడరల్ అధ్యక్ష గణతంత్రం |
| అధ్యక్షుడు | లూయిజ్ ఇనాసియో లూలా డా సిల్వా |
| స్వాతంత్ర్యం | 1822 సెప్టెంబర్ 7న పోర్చుగల్ నుండి స్వాతంత్ర్యం పొందింది. |

(మిగతా 4వ పేజీలో...)

**నరేంద్రమోదీ ఐదు దేశాల పర్యటనల సంక్షిప్త వివరాలు**

| దేశం | తేదీలు | ముఖ్యాంశాలు |
|---|---|---|
| ఘనా | జూలై-3 | పార్లమెంటు ప్రసంగం, డిజిటల్-వ్యవసాయ సహకారం |
| ట్రినిడాడ్ & టోబాగో | జూలై 3-4 | ఐటీ-విద్య ఒప్పందాలు, భారీ స్వాగతం |
| అర్జెంటీనా | జూలై 4-5 | లిథియం,వ్యవసాయం, AI సహకారం |
| బ్రెజిల్ | జూలై 5-8 | BRICS సదస్సు, 6 ద్వైపాక్షిక ఒప్పందాలు |
| నమీబియా | జూలై 9 | వన్యప్రాణి, డిజిటల్ ఇండియా పాయింట్స్ |

అనంతారపు కృష్ణయ్య, డైరెక్టర్
శ్రీ సాయి కోచింగ్ సెంటర్,
కోదాడ, సూర్యాపేట (జిల్లా),
99487 50605



## డియస్సీ గ్రూప్-1, గ్రప్-2 జె.ఎల్.,

# జాగ్రఫీ



**1. క్రింది అంశాల వాస్తవికతను గుర్తించుము?**
ఎ.సూర్య కిరణాలు భూమిని చేరుకున్న తరువాత కూడా ఉపరితలం అంతా ఒకే రకంగా వేడి కలిగించవు.
ఆర్. భూమి ఉపరితలం ఒంపు తిరిగి ఉండటం.
1. (ఎ) మరియు (ఆర్) రెండూ సరైనవే, కాని (ఎ)కి, (ఆర్) సరైన వివరణ కాదు.
2. (ఎ) మరియు (ఆర్) రెండూ సరైనవే మరియు (ఎ)కి (ఆర్) సరైన వివరణ
3. (ఎ) తప్పు మరియు (ఆర్) నిజం
4. (ఎ) నిజమైనది మరియు (ఆర్) తప్పు.

**2. భూమి జలభాగాలు వేడెక్కడంలో వరుసక్రమం గుర్తించుము?**
1. తొందరగా, తొందరగా
2. నిదానంగా, నిదానంగా
3. తొందరగా, నిదానంగా
4. నిదానంగా, తొందరగా


**3. సముద్రమట్టం నుండి సిమ్లా ఎన్ని మీటర్ల ఎత్తులో ఉంది?**
1. 200 మీ. 2. 1000 మీ.
3. 2000 మీ. 4. 2200 మీ.

**4. క్రింది అంశాల వాస్తవికతను గుర్తించుము?**
ఎ. మబ్బుగా ఉన్న రోజుల్లో అంత వేడిగా ఉండదు.
ఆర్.సౌరశక్తిలోని కొంత భాగాన్ని వాతావరణంలోని మబ్బులు, పొగ, ధూళి గ్రహించ కుండా ప్రసరింపజేస్తాయి.
1. (ఎ) మరియు (ఆర్) రెండూ నిజమైనవి.
2. (ఎ) మరియు (ఆర్) రెండూ సరైనవి కావు.
3. (ఎ) నిజమైనది కాని (ఆర్) తప్పు.
4. (ఎ) తప్పు కాని (ఆర్) నిజమైనది.

**5. ఇండోనేషియాలో శీతాకాలం ఎందుకు ఉండదు?**
1. అది భూమధ్యరేఖ ప్రాంతంలో ఉన్నందువల్ల
2. అది ఒక దీవి కాబట్టి
3. అది భూమధ్య రేఖకు దూరంగా ఉన్నందువల్ల
4. అది కొండ ప్రాంతమయంగా ఉంటుంది కాబట్టి.

**6. సూర్యకిరణాల సాంద్రత ఎక్కువగా ఉన్న ప్రాంతం?**
1. విశాఖపట్నం 2. చెన్నై
3. భువనేశ్వర్ 4. కోల్‌కత్తా

**7. ఈ క్రింది పేర్కొనబడిన వాక్యాలలో సరైన దానిని గుర్తించండి?**
1. సూర్యకిరణాల వాలు తక్కువగా ఉన్నప్పుడు సూర్యపుటం తీవ్రత ఎక్కువగా ఉండును.
2. సూర్యకిరణాల వాలు తక్కువగా ఉన్నప్పుడు సూర్యపుటం తీవ్రత తక్కువగా ఉంటుంది.
3. సూర్యకిరణాల వాలు తక్కువగా ఉన్నప్పుడు సూర్యపుటం తీవ్రత స్థిరంగా ఉంటుంది.
4. పైవన్నీ సరైనవే.




## సూర్యుడు - శక్తి వనరు

**8. క్రింది వాటిలో సరికాని దానిని గుర్తించండి?**
1. ఉదయం చల్లగాను, సాయంత్రం వేడిగాను ఉంటుంది.
2. కొండలపైన చల్లగాను, మైదాన ప్రాంతాల్లో వేడిగా ఉంటుంది.
3. వేసవిలో వేడిగాను, శీతాకాలంలో చల్లగాను ఉంటుంది.
4. భూమధ్యరేఖ ప్రాంతం, ధృవ ప్రాంతం కంటే చల్లగా ఉంటుంది.

**9. గరిష్ట, కనిష్ట ఉష్ణోగ్రతలలో చాలా తేడా ఉండే శీతోష్ణస్థితి**
1. భూమధ్యరేఖా శీతోష్ణస్థితి
2. ఋతుపవన శీతోష్ణస్థితి
3. ఖండాంతర్గత శీతోష్ణస్థితి
4. సముద్ర ప్రభావిత శీతోష్ణస్థితి

**10. భూ వికిరణాన్ని అడ్డుకునే వాయువు**
1. ఆక్సిజన్ 2. కార్బన్ డై ఆక్సైడ్
3. హైడ్రోజన్ 4. నైట్రోజన్

**11. క్రింది వాటిలో సరికానిది ఎన్నుకొనుము.**
1.పతన కోణాలు భూపరిభ్రమణం వల్ల నిరంతరం మారుతూ ఉంటాయి.
2. పతన కోణం ఉత్తరార్ధగోళంలో మే, జూన్ నెలల్లో తక్కువగా ఉంటుంది.
3. పతన కోణం ఉత్తరార్ధగోళంలో నవంబర్, డిసెంబర్ నెలల్లో ఎక్కువగా ఉంటుంది.
4. పతనకోణం దక్షిణార్ధ గోళంలో నవంబర్, డిసెంబర్ నెలల్లో ఎక్కువగా ఉంటుంది.

**12. క్రింది వాటిలో సరిగ్గా జతచేసిన దానిని గుర్తించుము?**
ఎ. ఏదైనా ఒక వస్తువు శక్తిని వెలువరించటం – వికిరణం
బి. సూర్యుడి నుండి నిరంతరం వెలువడే శక్తి – సౌర వికిరణం
సి. భూమి ఉపరితలానికి చేరుకునే సౌర వికిరణం – సౌరపుటం
1. (ఎ), (బి) మరియు (సి)
2. (ఎ) మరియు (సి)
3. (బి) మరియు (సి)
4. (ఎ) మరియు (బి)

13. క్రింది అంశాల వాస్తవికతను గుర్తించుము.
ఎ. భూమి వాతావరణంలోకి ప్రవేశించే సౌరశక్తిలో చాలా తక్కువ మాత్రమే భూమి ఉపరితలాన్ని చేరుకుంటుంది.
బి. సౌరశక్తిలో 3వ వంతు భూ వాతావరణం వల్ల పరావర్తనం చెందుతుంది.
1. (ఎ) మరియు (ఆర్) తప్పు
2. (ఎ) నిజం మరియు (ఆర్) తప్పు.
3. (ఎ) మరియు (ఆర్) నిజం.
4. (ఎ) తప్పు మరియు (ఆర్) నిజం.

**14. క్రింది వాఖ్యాలను పరిశీలించి వాటిలో సరికాని దానిని గుర్తించుము.**
ఎ. మొక్కకు అనువైన వాతావరణాన్ని కృత్రిమంగా కల్పించడం ద్వారా అన్ని చోట్ల పంటలు పండించుటకు చేసే మానవ ప్రయత్నమే హరితగృహాలు.
బి.బాగా చలిగా ఉండే ప్రదేశాలలో హరితగృహాలు నిర్మించి కూరగాయలు, పళ్ళు పండిస్తున్నారు.
సి.హరిత గృహాల గోడలు పారదర్శకంగా ఉంటూ ఎండను లోపలికి రానీయకుండా చేస్తాయి.
1. (ఎ) మాత్రమే 2. (బి) మరియు (సి)
3. (ఎ) మరియు (సి)
4. (సి) మాత్రమే

**15. క్రింది వ్యాఖ్యానాలను పరిశీలించి వాటిలో వాస్తవమైన దానిని గ్రహించుము.**
ఎ. భూమధ్యరేఖా ప్రాంతంలో ఎక్కువ విస్తీర్ణంలో సౌరశక్తి పడుతుంది.
బి. భూమధ్యరేఖా ప్రాంతంలో తక్కువ విస్తీర్ణంలో సౌరశక్తి పడుతుంది.
సి. భూమధ్యరేఖ నుండి ఉత్తరానికి లేదా దక్షిణానికి వెళుతుంటే ఎక్కువ విస్తీర్ణంలో సౌరశక్తి పడుతుంది.
డి. భూమధ్యరేఖ నుండి ఉత్తరానికి లేదా దక్షిణానికి వెళుతుంటే తక్కువ విస్తీర్ణంలో సౌరశక్తి పడుతుంది.
1. (ఎ) మరియు (బి)
2. (ఎ) మరియు (డి)
3. (బి) మరియు (సి)
4. (సి) మరియు (డి)

**16. ఉష్ణోగ్రత విలోమానికి కారణం కానిది?**
1. రాత్రి సమయం ఎక్కువగా ఉండటం.
2. పగటి సమయం తక్కువగా ఉండటం.
3. వాతావరణ పారదర్శకత
4. శీతాకాలం

**17. సూర్యుని పతనకోణం పూర్తి వాలు కలిగి ఉండే ప్రాంతం?**
1. ధృవ ప్రాంతం
2. భూమధ్యరేఖా ప్రాంతం
3. ఆయనరేఖా మండలం
4. ఆర్కిటిక్ వలయం

**18.క్రింది వాటిలో సరిగ్గా జతచేసిన దానిని గుర్తించుము?**
ఎ. సముద్రమట్టం నుండి ఢిల్లీ నగరం ఉన్న ఎత్తు 200 మీ.
బి. సముద్రమట్టం నుండి సిమ్లా నగరం ఉన్న ఎత్తు 1600 మీ.
సి. సముద్రమట్టం నుండి ప్రతి 1000 మీటర్ల ఎత్తుకు తగ్గే ఉష్ణోగ్రత 6.4డి. సెం.గ్రే.
1. (ఎ) మరియు (బి)
2. (ఎ) మరియు (సి)
3. (బి) మరియు (సి)
4. (ఎ), (బి) మరియు (సి)

**19. క్రింది వాటిలో ఏది ఖండాంతర్గత శీతోష్ణస్థితి యొక్క లక్షణాలు?**
ఎ. సముద్రానికి దూరంగా ఇలాంటి ప్రాంతాలు ఉంటాయి.
బి. దైనందిన గరిష్ట, కనిష్ట ఉష్ణోగ్రతలలో చాలా వ్యత్యాసం ఉంటుంది.
1. (ఎ) తప్పు మరియు (బి) నిజం.
2. (ఎ) సరైనది మరియు (బి) తప్పు.
3. (ఎ) మరియు (బి) రెండూ తప్పు
4. (ఎ) మరియు (బి) రెండూ సరైనవి.

**20.సాధారణ మానవుని శరీర సగటు ఉష్ణోగ్రత?**
1. 98.40 సెం.గ్రే. 2. 300 సెం.గ్రే.
3. 370 సెం.గ్రే. 4. 730 సెం.గ్రే.

**జవాబులు:** 1)2, 2)3, 3)4, 4)3, 5)1, 6)2, 7)1, 8)4, 9)3, 10)2, 11)4, 12)1, 13)3, 14)4, 15)2, 16)3, 17)1, 18)2, 19)4, 20)3



**పొదం సుధాకర్**
ఫ్యాకల్టీ

## రచనలకు ఆహ్వానం

పోటీ పరీక్షలకు అత్యుత్తమ మెటీరియల్, గైడెన్స్ అందిస్తూ 'ప్రజ్ఞ' విద్యార్థుల మన్ననలందుకుంది. 'ప్రజ్ఞ'ను మరింత ఉపయోగకరంగా తీర్చి దిద్దేందుకు అధ్యాపకులు, ఔత్సాహికుల నుంచి రచనలను (మెటీరియల్) ఆహ్వానిస్తున్నాం. ఏపీపీఎస్సీ, టీజీపీఎస్సీ, ఆర్ఆర్బీ, ఎస్ఎస్సి, బ్యాంక్, డీఎస్సీ తదితర పోటీ పరీక్షల మెటీరియల్‌ను సులభరీతిలో విద్యార్థులకు అర్థమయ్యే విధంగా రాయగల అధ్యాపకులు మెటీరియల్‌ను 'ప్రజ్ఞ' ఇమెయిల్ (suryaapragna71@gmail.com)కు లేదా 7288890072 వాట్సప్ నెంబరుకు పంపవచ్చు. రచనతో పాటు ఫోటో, ఫోన్ నెంబర్, అడ్రస్ తదితర వివరాలను జత చేయాలి.

# Previovs Paper

# APPSC Group-2 Mains

# జనరల్ స్టడీస్ పేపర్-2

(గత సంచిక తరువాయి)

**సెక్షన్-ఎ ఇండియన్ & ఏ.పి. ఎకానమీ**

**44. భారతదేశంలో వ్యాపారం చేయడం సులభతరం చేయడానికి క్రింది సంస్కరణల్లో ఏది దోహదపడింది?**

1. జియస్‌టి (వస్తువులు మరియు సేవల పన్ను) ప్రవేశ పెట్టబడుట.
2. భారతీయ కంపెనీలలో అన్ని విదేశీ యాజమాన్య పరిమితులను తొలగించడం.
3. అన్ని ప్రైవేటు బ్యాంకుల జాతీయీకరణ
4. ప్రభుత్వరంగ సంస్థలను కొత్త రంగాల్లోకి విస్తరించడం.

**45. కింది వాటిలో వేటిపై జియస్‌టి లేదు?**

1. పెట్రోలు మరియు డీజిల్
2. లిక్కర్ / మద్యము
3. వినియోగదారులకు విద్యుత్ సరఫరా
4. దాతృత్వ సంస్థల సేవలు

1. 1,2 మాత్రమే 2. 1,2,3 మాత్రమే

3. 1,2,4 మాత్రమే 4. పైవన్నీ

**46. ప్రకటన (ఎ) - ప్రపంచ మరియు బాహ్య సవాళ్ళు ఉన్నప్పటికీ 24 ఆర్థిక సంవత్సరం (ఎఫ్‌వై)లో భారత వాస్తవ జిడిపి 8.2% పెరిగింది.**

**కారణం (ఆర్) - స్థూల ఆర్థిక స్థిరత్వాన్ని కొనసాగించడంపై దృష్టి కేంద్రీకరించడం వల్ల ఈ సవాళ్ళు భారత ఆర్థిక వ్యవస్థపై తక్కువ ప్రభావాన్ని చూపాయి.**

1. (ఎ) మరియు (ఆర్) రెండూ నిజం, మరియు (ఆర్) అనేది (ఎ) యొక్క సరైన వివరణ
2. (ఎ) మరియు (ఆర్) రెండూ నిజం, మరియు (ఆర్) అనేది (ఎ) యొక్క సరైన వివరణ కాదు.
3. (ఎ) నిజం మరియు (ఆర్) తప్పు.
4. (ఎ) తప్పు మరియు (ఆర్) నిజం.

**47. నేషనల్ మల్టీ డైమెన్షనల్ పావర్టీ ఇండెక్స్ (ఎమ్‌పిఐ)ని అంచనా వేయడానికి ఏ భారతీయ సంస్థ బాధ్యత వహిస్తుంది?**

1. ప్రణాళిక సంఘం
2. నీతి ఆయోగ్
3. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
4. ఆర్థిక మంత్రిత్వ శాఖ

**48. ప్రకటన (ఎ) - ప్రపంచ భౌగోళిక రాజకీయ సవాళ్ళు ఉన్నప్పటికీ భారత ఆర్థిక వ్యవస్థ స్థితిస్థాపకతను ప్రదర్శించింది.**

**కారణం (ఆర్) - భారతదేశం యొక్క ఆర్థిక మరియు ద్రవ్య విధానాలు కోవిడ్ తర్వాత ఆర్థిక మరియు ద్రవ& స్థిరత్వాన్ని నిర్ధారించాయి.**

1. (ఎ) మరియు (ఆర్) రెండూ సరైనవి మరియు (ఆర్) అనేది (ఎ)యొక్క సరైన వివరణ
2. (ఎ) మరియు (ఆర్) రెండూ సరైనవి మరియు (ఆర్) అనేది (ఎ)యొక్క సరైన వివరణ కాదు.
3. (ఎ) సరి కాని (ఆర్) తప్పు.
4. (ఎ) తప్పు, కాని (ఆర్) సరి.

**49. ఆర్థిక సంవత్సరం (ఎఫ్‌వై) 2024 లో ఆర్‌బిఐ చే నిర్వహించబడిన 49 ఫైన్ ట్యూనింగ్ ఆపరేషన్ల ఉద్దేశ్యం ఏమిటి?**

1. ద్రవ్యత్వ పరిస్థితులను కఠినతరం చేయడానికి
2. ద్రవ్యత్వ పరిస్థితులను సులభతరం చేయడానికి.
3. ద్రవ్యత్వ విధాన వైఖరికి అనుగుణంగా ద్రవ్యత్వ పరిస్థితులను నిర్వహించడానికి.
4. డబ్బు సరఫరాను పెంచడానికి.

**50. వ్యాఖ్యానం (ఎ) - ఆర్‌బిఐ 10 ఆగష్టు 2023న 10శాతం తాత్కాలిక ఐ-సిఆర్‌ఆర్‌ని ప్రకటించింది.**

**వ్యాఖ్యానం (బి) - ఈ చర్య బ్యాంకింగ్ వ్యవస్థ నుండి సుమారు రూ. 1.1 లక్ష కోట్లను స్వాధీనం చేసుకున్నది.**

1. వ్యాఖ్యానం ఎ మాత్రమే సరైనది.
2. వ్యాఖ్యానం బి మాత్రమే సరైనది.
3. వ్యాఖ్యానాలు ఎ మరియు బి రెండూ సరైనవి.
4. వ్యాఖ్యానాలు ఎ మరియు బి రెండూ సరైనవి కావు.

**51. వ్యాఖ్యానం (ఎ) - భారతదేశం అతిపెద్ద పాల ఉత్పత్తిదారు.**

**వ్యాఖ్యానం (బి) - భారతదేశం రెండవ అతిపెద్ద పండ్లు, కూరగాయలు మరియు చక్కెర ఉత్పత్తిదారు.**

1. వ్యాఖ్యానం ఎ మాత్రమే సరైనది.
2. వ్యాఖ్యానం బి మాత్రమే సరైనది.
3. రెండు వ్యాఖ్యానాలు ఎ మరియు బి సరైనవి.
4. రెండు వ్యాఖ్యానాలు ఎ మరియు బి సరైనవి కావు.

**52. నాఫెడ్, ఎన్‌సిసిఎఫ్ మరియు కేంద్రీయ భండార్ ద్వారా విక్రయించడానికి ప్రభుత్వం భారత్ రైస్‌ని కిలోకి ఏ సబ్సిడీ ధరతో ప్రవేశపెట్టింది?**




1. రూ.2 2. రూ. 29

3. రూ. 1 4. రూ. 12

**53. ప్రతి గ్రామీణ ఇంటికి 2024 నాటికి కుళాయి నీటి కనెక్షన్ అందించడానికి ఏ కార్యక్రమం ప్రారంభించబడినది?**

1. జల జీవన్ మిషన్ (జెజెఎమ్)
2. స్వచ్ఛ భారత మిషన్ (యస్‌బిఎమ్)
3. పిఎమ్ పోషణ్
4. అమృత్

**54. ఎడమ కాలంలోని సెక్టార్‌లను కుడి కాలమ్‌లో వాటి సంబంధిత (ఆంధ్రప్రదేశ్ 2023-24 ముందస్తు అంచనాల ప్రకారము) జివిఎ వృద్ధి రేటుతో సరిపోల్చండి.**

| కాలం-ఎ | కాలం-బి |
|---|---|
| ఎ. వ్యవసాయం మరియు అనుబంధ కార్యకలాపాలు | ఎ. 5.21% |
| బి. పరిశ్రమ | బి. 8.02% |
| సి. సేవల రంగం | సి. 1.69% |

కోడ్‌లు :

1. ఎ-సి,బి-బి,సి-ఎ
2. ఎ-ఎ,బి-బి,సి-సి
3. ఎ-బి,బి-ఎ,సి-సి
4. ఎ-సి,బి-ఎ,సి-బి

**55. వ్యాఖ్యానం (ఎ) - 2023-24 సంవత్సరానికి (పి.ఇ.) మొత్తం భారతదేశం యొక్క తలసరి ఆదాయం రూ. 1,84,205గా అంచనా వేయబడినది.**

**వ్యాఖ్యానం (బి) - పై మొత్తం భారతదేశం తలసరి ఆదాయం, ఆంధ్రప్రదేశ్ 2023-24 (ఎ.ఇ) తలసరి ఆదాయం కంటే తక్కువ (2014-15 నుండి 2023-24 వరకు ప్రస్తుత ధరల ప్రకారము)**

1. వ్యాఖ్యానం ఎ మాత్రమే సరైనది.
2. వ్యాఖ్యానం బి మాత్రమే సరైనది.
3. రెండు వ్యాఖ్యానాలు ఎ మరియు బి సరైనవి.
4. రెండు వ్యాఖ్యానాలు ఎ మరియు బి సరైనవి కావు.

**56. వ్యాఖ్యానం (ఎ)- భారతదేశంలో ఆయిల్ ఫామ్ ఉత్పాదకతలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం 1వ స్థానంలో ఉంది.**

**వ్యాఖ్యానం (బి) - భారతదేశంలో మామిడి పండ్ల ఉత్పాదకతలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం 2వ స్థానంలో ఉంది.**

1. వ్యాఖ్యానం ఎ మాత్రమే సరైనది.
2. వ్యాఖ్యానం బి మాత్రమే సరైనది.
3. రెండు వ్యాఖ్యానాలు ఎ మరియు బి సరైనవి.
4. రెండు వ్యాఖ్యానాలు ఎ మరియు బి సరైనవి కావు.

**57. సోషియో ఎకనామిక్ సర్వే 2023-24 ప్రకారము ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎన్ని రైతు భరోసా కేంద్రాలను (ఆర్‌బికెలు) ఏర్పాటు చేసింది?**

1. 10,778 2. 1,104

3. 33,120 4. 53, 580

**58. భారత ప్రభుత్వ జాతీయ గణాంక కార్యాలయం (ఎన్‌ఎస్‌ఓ), ఎమ్‌ఓయస్‌పిఐ రెండవ ముందస్తు అంచనాల ప్రకారము 2022-23 సంవత్సరానికి ప్రస్తుత ధరల వద్ద ఆంధ్రప్రదేశ్ జివిఎలో వివిధ రంగాల భాగం ఎంత?**

1. వ్యవసాయం-36.19%, పరిశ్రమ-23.36% మరియు సేవలు-40.45%
2. వ్యవసాయం-23.36%, పరిశ్రమ-36.19% మరియు సేవలు-40.45%
3. వ్యవసాయం-40.45%, పరిశ్రమ-23.36% మరియు సేవలు-36.19%
4. వ్యవసాయం-26.19%, పరిశ్రమ-33.36% మరియు సేవలు-40.45%

**59. ప్రధానమంత్రి ఆర్థిక సలహా మండలి తయారు చేసిన రిలేటివ్ ఎకనామిక్ పెర్ఫార్మెన్స్ ఆఫ్ ఇండియన్ స్టేట్స్ (1960-61 నుండి 2023-24) నివేదిక ప్రకారము 2023-24 ఆర్థిక సంవత్సరంలో జాతీయ జిడిపిలో ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాల వ్యక్తిగత వాటా శాతం ఎంత?**

1. ఆంధ్రప్రదేశ్-4.7 మరియు తెలంగాణ-4.9
2. ఆంధ్రప్రదేశ్-4.9 మరియు తెలంగాణ-4.7
3. ఆంధ్రప్రదేశ్-4.5 మరియు తెలంగాణ-5.1
4. ఆంధ్రప్రదేశ్-5.1 మరియు తెలంగాణ-4.5

**60. ప్రకటన (ఎ) - ఆంధ్రప్రదేశ్ 2016-21 మధ్య కాలంలో మొత్తం ప్రభుత్వ వ్యయంలో మూలధన వ్యయం వాటా 15% కంటే తక్కువగా ఉంది.**

**ప్రకటన (బి) - మూలధన వ్యయం మౌలిక సదుపాయాల కల్పన పట్ల రాష్ట్ర నిబద్ధతను ప్రతిబింబిస్తుంది.**

1. ఎ నిజం కాని బి తప్పు
2. ఎ తప్పు కాని బి నిజం
3. ఎ మరియు బి రెండూ నిజం
4. ఎ మరియు బి రెండూ తప్పు

**61. కేంద్ర బడ్జెట్ 2024-25లో విశాఖపట్నం-చెన్నై మరియు బెంగుళూరు-హైదరాబాద్ పారిశ్రామిక నడవాల (కారిడార్ల) అభివృద్ధిలో భాగమైన ఏ పారిశ్రామిక వాడలకు, భారత ప్రభుత్వం ఆర్థిక సహాయం అందిస్తుంది?**

1. కొప్పర్తి మరియు ఓర్వకల్
2. చిత్తూరు మరియు దొనకొండ
3. ఓర్వకల్ మరియు దొనకొండ
4. కొప్పర్తి మరియు చిత్తూరు.

**62. ఆంధ్రప్రదేశ్ బడ్జెట్ 2024-25 ప్రకారము, 2024-25 ఆర్థిక సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్ జియస్‌డిపిలో ప్రభుత్వ రుణశాతం ఇలా అంచనా వేయబడింది.**

1. 31.46% 2. 34.14%

3.33.71% 4. 32. 60%

**63. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ చట్టం, 2014 క్రింద ఏర్పాటు చేసిన ఈ క్రింది కేంద్రీయ సంస్థలను వాటి స్థానాలతో సరిపోల్చండి.**

| | |
|---|---|
| ఎ. ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ | 1. కర్నూలు |
| బి. ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్మెంట్ | 2. తిరుపతి |
| సి. ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ | 3. విజయనగరం. |
| డి. ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ | 4. విజయవాడ |
| ఇ. గిరిజన విశ్వవిద్యాలయం | 5. విశాఖపట్నం. |

కోడ్‌లు :

1. ఎ-1,బి-2,సి-3,డి-4,ఇ-5
2. ఎ-2,బి-5,సి-4,డి-1,ఇ-3
3. ఎ-1,బి-4,సి-3,డి-5,ఇ-2
4. ఎ-2,బి-4,సి-5,డి-3,ఇ-1

**64. ఆంధ్రప్రదేశ్‌లోని అమరావతి కోసం కేంద్ర మంత్రి వర్గం ఆమోదించిన కేంద్ర సహాయం క్రింద రైల్వే ప్రాజెక్టుకు సంబంధించి ఈ క్రింది వాటిలో ఏది సరైన ప్రకటన కాదు?**


1. ప్రతిపాదిత రైల్వే లైన్ ఎర్రుపాలెం మరియు నంబూరు మధ్య ఉంది.
2. ఈ ప్రాజెక్టు వ్యయం 57 కిలోమీటర్లకు రూ. 2,245 కోట్లు.
3. ఈ రైల్వే లైన్ ఆంధ్రప్రదేశ్‌లోని ఎన్టీఆర్ మరియు గుంటూరు జిల్లాల మీదుగా మరియు తెలంగాణలోని ఖమ్మం జిల్లా గుండా వెలుతుంది.
4. ప్రాజెక్టు ప్రతిపాదిత కాలపరిమితి 6 సంవత్సరాలు.

**జవాబులు :**

**44)1, 45)4, 46)1, 47)2, 48)1, 49)3, 50)3, 51)3, 52)2, 53)1, 54)1, 55)3, 56)3, 57)1, 58)1, 59)1, 60)3, 61)1, 62)2, 63)2, 64)4**

# APPSC, TSPSC DSC SI of Police జనరల్ సైన్స్ బయాలజి

1. మానవుని యొక్క శరీరంలో అత్యధికంగా ఉండే ప్రోటీన్ ఈ క్రింది వాటిలో ఏది?
   1. కొల్లాజన్ 2. కాండ్రిన్
   3. మయోసిన్ 4. మెలనిన్
3. సాధారణంగా మానవుని యొక్క కపాలంలో ఉండే మొత్తం ఎముకల యొక్క సంఖ్య ఎంత?
   1. 7 2. 8
   3. 12 4. 29
4. మానవుని యొక్క శరీరంలో ఉండే మొత్తం ఎముకల యొక్క సంఖ్య ఎంత?
   1. 206 2. 300
   3. 639 4. 339




5. మానవుని యొక్క శరీరంలో గల అతి పెద్ద కండరంగా దేనిని పేర్కొంటారు?
   1. గ్లూటియస్ మాక్సిమస్
   2. స్టెపిడ్స్
   3. సర్టోరియస్
   4. మా సెట్టర్
6. సాధారణంగా పేగు జీర్ణాశయంలో ఉండేటటువంటి కండరాలు ఏ రకానికి సంబంధించినవి?
   1. అరేకిత కండరాలు 2. రేకిత కండరాలు
   3. హృదయ కండరాలు 4. ఏదీకాదు
7. సాధారణంగా చిన్నపిల్లల్లో డి విటమిన్ లోపం వలన ఎముకలు వంగడం వలన కలిగే వ్యాధి ఏది?
   1. రికెట్స్ 2. గౌట్
   3. అస్టియో మలేసియా 4. ఫ్లోరోసిస్
8. మానవునిలో ఉండే మొత్తం కండరాల యొక్క సంఖ్య ఎంత?
   1. 630 2. 629
   3. 639 4 640
9. సాధారణంగా కండరాలు సంకోచానికి ఉపయోగపడే మూలకాలు ఈ క్రింది వాటిలో ఏవి?
   1. క్యాల్షియం అయాన్స్ 2. కాల్షియం
   3. పాస్పరస్ 4. పైవన్నీ
10. సాధారణంగా ఎముకల పొడి బరువుల్లో ఉండే అకర్బన పదార్థాల యొక్క శాతం ఎంత?
   1. 65% 2. 35%
   3. 50% 4. 70%
11. అస్థి పంజరం యొక్క ప్రధాన విధులు ఏవి?
   1. సున్నిత అవయవాలకు రక్షణ
   2. చలనానికి సహాయం
   3. శరీరానికి ఆకారం, నిర్మాణం ఇవ్వడం
   4. పైవన్నీ
12. సాధారణంగా క్రికెట్ ఆటలో ఫాస్ట్ బౌలర్ ఎక్కువగా ఉపయోగించే కీలుఈ క్రింది వాటిలో ఏది
   1. బంతి గిన్నె కీలు, మడత బంధు కీలు
   2. జారుడు కీలు 3. బంగారపు కీలు
   4. ఏది కాదు
13. స్పాండిలైటిస్ వ్యాధి యొక్క లక్షణం ఈ క్రింది వాటిలో ఏది?
   1. వెన్నునొప్పి 2. సైనోవియల్ ద్రవం తగ్గడం
   3. కీళ్ల మధ్య ఉన్న మృదులాస్థి నశించడం
   4. పైవన్నీ

**జవాబులు**

1.1 2.3 3. 3 4.1 5.1 6.1 7.1 8.3 9.1 10.1 11.4 12.1 13.1

# SSC, RRB, PSC Police, Bank Exams REASONING ODD MAN OUT

(గత వారం తరువాయి....)

8. ఈ క్రింధి పదాలలో భిన్నమైన దానిని గుర్తించుము.
   ఎ. 16 బి. 25 సి. 49 డి. 63
   వివరణ : ఎ. 16=4×4 బి. 25=5×5
   సి. 49=7×7 డి. 63=7×9
   (డి) తప్ప మిగిలినవి ఖచ్చితమైన వర్గాలు.
   జవాబు : (డి)
9. ఈ క్రింధి పదాలలో భిన్నమైన దానిని గుర్తించుము.
   ఎ. MAT బి. CUP
   సి. CAT డి. BAT
   వివరణ : MAT - CAT - BAT లలో AT అనేవి 2,3 స్థానాలలో ఉన్నాయి. CUP లో లెటర్స్ భిన్నముగా ఉన్నాయి.
   జవాబు : (బి) CUP
10. ఈ క్రింధి పదాలలో భిన్నమైన దానిని గుర్తించుము.
   ఎ. 2-5-8-11 బి. 16-19-22-25
   సి. 32-35-38-41 డి. 50-57-59-65
   వివరణ : ఎ. 2-5-8-11 --> 2+3=5; 5+3=8; 8+3=11 -->
   Difference between numbers is “3”.
   బి. 16 - 19 - 22 - 25 --> 16+3=19; 19+3=22; 2+3=25.
   Difference between numbers is “3”.
   సి. 32 - 35 - 38 - 41 ----> 32+3=35; 35+3=38; 38+3=41.
   Difference between Numbers is “3”
   డి. In ‘50 - 57 - 59 - 65’ ----> 50+7=57; 57+2=59, 59+6=65
   Here, difference between the numbes is 7,2,9 which is Odd.
   జవాబు : (డి) 50-57-59-65.
11. ఈ క్రింధి పదాలలో భిన్నమైన దానిని గుర్తించుము.
   ఎ. 72 బి. 78 సి. 54 డి. 81
   వివరణ :
   ఎ. 72=7+2=9. బి. 78=7+8=15
   సి. 54=5+4=9 డి. 81=8+1=9.
   ఇందులో (బి) తప్ప మిగిలిన సంఖ్యలలోని అంకెలను కూడితే 9 వస్తుంది. కావున జవాబు (బి)
12. ఈ క్రింధి పదాలలో భిన్నమైన దానిని గుర్తించుము.
   ఎ. 81 బి. 64
   సి. 27 డి. 49
   వివరణ :
   ఎ - 81 =9×9
   బి. 64 = 8×8
   సి. 27 =3×3×3
   డి. 49=7×7
   ఇందులో (సి) తప్ప మిగిలినవి ఖచ్చిత వర్గాలు. కావున జవాబు (సి)
13. ఈ క్రింధి పదాలలో భిన్నమైన దానిని గుర్తించుము.
   ఎ. 6 బి. 63 సి. 26 డి. 124
   వివరణ :
   ఎ. $6=3^2-3$
   బి. $63 = 4^3-1=64-1=63$
   సి. $26=3^3-1=27-1=26$
   డి. $124=5^3-1=125-1=124$
   ఇందులో ‘ఎ’ తప్ప మిగిలినవి ఒకే విధంగా ఉన్నాయి.
   కావున జవాబు (ఎ).

Dr. M.Reddi Ramu,
Professor, Viswam
Engineering College
(Autonomous),
Madanapalli



# క్విజ్ ఆరోగ్యమే సంపద

1. రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రించేందుకు, తక్కువ చక్కెర కలిగిన పండు ఏది?
   1) అరటికాయ 2) మామిడి
   3) అవకాడో 4) అనాసపండు
2. రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రించేందుకు యాంటీ ఆక్సిడెంట్లు మరియు నారు తో సమృద్ధిగా ఉండే పండ్లను ఎంచుకోండి.
   1) ద్రాక్ష
   2) బెరీస్ (స్ట్రాబెర్రీలు, బ్లూబెర్రీలు, రాస్బెర్రీలు)
   3) కలబంద
   4) పప్పు పండు
3. చక్కెర శోషణను నెమ్మదించేందుకు పాలీఫెనాల్స్ మరియు నారు తో సమృద్ధిగా ఉండే పండు ఏది?
   1) ఆపిల్ 2) కివి
   3) జామకాయ 4) అత్తి పండు
4. తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ కలిగి, రక్తంలోని చక్కెర స్థాయిని స్థిరంగా ఉంచే పండు ఏది?
   1) నారింజ పండు
   2) పనసపండు
   3) సీతాఫలం 4) లైచీ
5. మదనపల్లె టమాటాకు GI ట్యాగ్ ఎందుకు ముఖ్యమైనదిగా భావిస్తున్నారు?
   1) ఎక్కువ తీపి గుణం వల్ల
   2) ఎక్కువ రంగు కలిగి ఉండటం వల్ల
   3) సహజ రుచి, నిల్వ సామర్థ్యం, రవాణా సామర్థ్యం వల్ల
   4) చిన్న పరిమాణం వల్ల
6. అధికంగా నారుతో ఉండి, జీర్ణక్రియను నెమ్మదిగా చేసి, చక్కెర మోతాదును నియంత్రించే పండు ఏది?
   1) పియర్ పండు 2) దానిమ్మ
   3) సపోటా 4) బొప్పాయపండు
7. కన్నుల మెరుపుకు, అద్భుత దృష్టికి సహాయపడే క్యారెట్లలో ముఖ్యంగా ఏ విటమిన్ ఉంటుంది?



   1) విటమిన్ B12 2) విటమిన్ D
   3) విటమిన్ A 4) విటమిన్ C
8. ఊపిరితిత్తులకు ఓదార్పు ఇచ్చే, అలసట తగ్గించే, మసాలా పదార్థం ఏమిటి?
   1) మిరియాలు 2) అల్లం
   3) వెల్లుల్లి 4) పుదీనా
9. ఊపిరితిత్తుల ఆరోగ్యానికి సహాయపడే పదార్థం ఏమిటి?
   1) ఎర్ర క్యాప్సికం
   2) బీట్‌రూట్ 3) పచ్చిమిరపకాయ
   4) కారెట్
10. ఎముకలు దృఢంగా ఉండేందుకు సహాయపడే ఆహార పదార్థం ఏది?
   1) సెనగలు 2) పచ్చి బటానీలు
   3) బీన్స్ 4) కార్న్
11. ఈక్రింది వానిలో సరైన దానిని గుర్తించండి

ఎ. తెలుపు రంగులో ఉండే వెల్లుల్లి, పాలు వంటి ఆహారములో ‘ట్యూమర్ల’నుంచి మనల్ని కాపాడే ‘అల్లిసన్’ ఉంటుంది

బి. ఎరుపు, బచ్చలిపండు రంగు (పర్పుల్) లో ఉండే ఆహారములో ‘యాంథోసయానిన్స్’ ఉంటాయి, ఇవి శక్తివంతమైన యాంటిఆక్సిడెంట్లు గాను, రక్తము గడ్డకట్టకుండా ఆపేందుకు సహాయపడతాయి

సి. పసుపు రంగులో ఉండే ఆహారములో ‘బీటాక్రిప్టొక్సాన్థిన్ ఉంటుంది. వీటిలో రోగనిరోధకశక్తిని పెంచే ‘విటమిన్ -సి- ఉంటుంది. ఇది శరీర కణాలు పాడవకుండా ఆపుతుంది.

డి. ఆకుపచ్చరంగులో ఉన్న ఆహారములో ఇనుము (ఐరన్), కాల్షియం, ఖనిజలవణాలు ఎక్కువగా ఉంటాయి. రక్తహీనతను సరిచేస్తుంది. కంటి జబ్బులు రాకుండా కాపాడుతుంది. కాన్సర్ తో పోరాడే కాలేయ అజముల (లివర్ ఎంజైముల) ఉత్పత్తికి దోహదం చేస్తుంది.

ఇ. ఆరంజ్ రంగు ఆహారములో విటమిన్ -ఎ- ఎక్కువగా ఉంటుంది. దీనిలో ‘బీటాకెరోటీన్లు’ కంటి జబ్బులు రాకుండా కాపాడతాయి.

1. ఎ,బి,సి,డి,ఇ 2. ఎ,బి,సి,డి
3. బి,సి,డి,ఇ 4. ఎ,బి,సి

**సరైన సమాధానాలు:**

1. 3) అవకాడో
2. 2) బెరీస్
3. 1) ఆపిల్
4. 1) నారింజ పండు
5. 3) సహజ రుచి, నిల్వ సామర్థ్యం, రవాణా సామర్థ్యం వల్ల
6 1) పియర్ పండు
7. 3) విటమిన్ A
8. 2) అల్లం
9. 1) ఎర్ర క్యాప్సికం
10. 2) పచ్చి బటానీలు
11. 1) ఎ,బి,సి,డి,ఇ



మండా వెంకట అప్పారావు
హైదరాబాద్

# వీక్లీ రౌండప్

## అంతర్జాతీయం

**జులై 7 - జులై 13**

- బ్రిక్స్ కూటమి దేశాలపై అదనంగా ప్రతీకార ప్రతీకార సుంకాలు విధిస్తామన్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ బ్రిక్స్ శిఖరాగ్ర సమావేశాలకు ఆతిథ్యం ఇచ్చిన బ్రెజిల్‌పై 50 శాతం సుంకాలు విధిస్తున్నట్లు ప్రకటించారు.
- ట్రంప్ సుంకాలను జారీ చేస్తే, ఇతర దేశాలకు అదే హక్కు ఉందని, అగ్రరాజ్యానికి అధ్యక్షుడైన ట్రంప్ సుంకాల గురించి ప్రపంచాన్ని బెదిరించడం బాధ్యతా రాహిత్యంగా భావిస్తున్నానని ఈ నెల 8న జరిగిన బ్రిక్స్ సమావేశం ముగింపు కార్యక్రమంలో బ్రెజిల్ అధ్యక్షుడు లూలా డిసిల్వా అన్నారు.
- ఎలాన్ మస్క్‌కు చెందిన సామాజిక మాధ్యమం ఎక్స్ సీఈవో లిండా యాకారినో తన పదవికి రాజీనామా చేశారు.
- ఎలాన్ మస్క్ కంపెనీ ఎక్స్ఏఐ అభివృద్ధి చేసిన ఏఐ చాట్‌బాట్ 'గ్రోక్'ను నిషేధించాలని టర్కిష్ కోర్టు ఆదేశించింది.
- 166 మందికి చెందిన అస్తికలు, డీఎన్ఏలతో నింగిలోకి వెళ్లిన స్పేస్ క్యాప్సూల్ తిరుగు ప్రయాణంలో కూలింది.
- అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పేరును నెతన్యాహూ ప్రతిష్ఠాత్మక నోబెల్ శాంతి బహుమతికి ప్రతిపాదించారు.
- ఇండొనేషియాలోని లెవోటోబి లకి లకి అగ్నిపర్వతం మరోసారి బద్ధలైంది
- 'ఎడారి ఓడ' ఒంటె కన్నీళ్లకు పాము విషాన్ని హరించే శక్తి ఉన్నట్లు దుబాయ్‌లోని సెంట్రల్ వెటర్నరీ రీసెర్చ్ ల్యాబొరేటరీ నిర్వహించిన అధ్యయనంలో వెల్లడైంది.
- టిబెటన్ బౌద్ధ గురువు దలైలామాకు తన వారసుడిని ఎంపిక చేసే ప్రక్రియను నిర్ణయించే అధికారం లేదని బీజింగ్ మరోసారి స్పష్టం చేసింది.
- అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మెక్సికో, యూరోపియన్ యూనియన్ నుంచి దిగుమతి అయ్యే వస్తువులపై 30 శాతం సుంకాలు విధించారు. ఈ పెంచిన సుంకాలు ఆగస్టు 1 నుంచి అమల్లోకి వస్తాయి.
- అంటార్కిటికాలోని వెడెల్ సముద్ర ప్రాంతంలో 511 బిలియన్ (51,100 కోట్ల) బ్యారెళ్ల చమురు నిక్షేపాలను రష్యా పరిశోధకులు గుర్తించారు

## రాష్ట్రీయం

**జులై 7 - జులై 13**

- బిర్లా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (బిట్స్) క్యాంపస్‌ను రాజధాని అమరావతిలో ఏర్పాటు చేయనున్నట్లు బిర్లా గ్రూప్ చైర్మన్ కుమార్ మంగళం బిర్లా తెలిపారు.
- ప్రముఖ సినీ నటుడు కోట శ్రీనివాసరావు కన్నుమూశారు. ఆయన వయసు 83 సంవత్సరాలు.
- వరంగల్ కాజీపేటలో కేంద్రం ఏర్పాటు చేయనున్న కోచ్ ఫ్యాక్టరీలో వందేభారత్ రైళ్ల బోగీలు తయారు చేసేలా రైల్వే బోర్డు సూత్రప్రాయంగా నిర్ణయం తీసుకుంది.
- జాతీయ వైద్య మండలి(ఎన్ఎంసీ) చైర్‌పర్సన్‌గా అభిజాత్ చంద్రకాంత్ షెత్‌ను కేంద్ర క్యాబినెట్ అపాయింట్‌మెంట్ కమిటీ నియమించింది.
- క్రీస్తుపూర్వం శిలాయుగం నాటి సమాధులను కర్నూలు జిల్లాలో కోసిగి మండలం తిమ్మప్ప కొండపై గుర్తించారు. క్రీస్తు పూర్వం 600 నుంచి 1000 సంవత్సరాలకు చెందినఈ సమాధులు పురావస్తు పరంగా అత్యంత ప్రాధాన్యత కలిగినవవి
- ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ ఆస్ట్రాలజికల్ సైన్స్ సంయుక్త ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో జ్యోతిష్య మేళా నిర్వహించారు.





## జాతీయం

**జులై 7 - జులై 13**

- గుజరాత్‌లో వడోదర జిల్లాలోని పద్రా పట్టణ సమీపంలో గల మహిసాగర్ నదిపై నిర్మించిన 40 ఏళ్ల పురాత వంతెన కుప్పకూలింది. గంభీర బ్రిడ్జిలోని కొంత భాగం నదిలోకి పడిపోవటంతో మరణించిన వారి సంఖ్య 15కు పెరిగింది. సెంట్రల్ గుజరాత్, సౌరాష్ట్రను గంభీర వంతెన కలుపుతుంది.
- ఇంటర్నేషనల్ స్పేస్ స్టేషన్ కు వెళ్లిన భారత వ్యోమగామి శుభాన్షు శుక్లా మెంతి , పెసర విత్తనాలు పెంచుతున్నారు. జీరో గ్రావిటీ వాతావరణంలో ఈ మొక్కల పెరుగుదల ఎలా ఉంటుందోనన్న దానిపై ఆయన అధ్యయనం చేస్తున్నారు. ఈ పరిశోధనలో ధార్వాడ్ వ్యవసాయ విశ్వవిద్యాలయానికి చెందిన రవికుమార్ హొసమణి, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీకి చెందిన సుధీర్ సిద్ధపురెడ్డి అనే ఇద్దరు శాస్త్రవేత్తలు శుక్లాకు సహకరిస్తున్నారు.
- అరుణాచల్ ప్రదేశ్ సరిహద్దు సమీపంలో మెగా డ్యామ్‌ను చైనా నిర్మిస్తున్నదని దీనిని చైనా నీటిబాంబులా ఉపయోగించే ప్రమాదం ఉందని ఆ రాష్ట్ర సీఎం పెమా ఖండూ అన్నారు.
- దేశవ్యాప్తంగా ఆయా రాష్ట్రాల్లో ఓటర్ జాబితా సవరణ వచ్చే నెల నుంచి మొదలవుతుందని కేంద్రం ఎన్నికల సంఘం తెలిపింది.



- ప్రముఖ న్యాయవాది ఉజ్వల్ నికమ్, మాజీ దౌత్యవేత్త హర్షవర్ధన్ శ్రింగ్లా, చరిత్రకారిణి మీనాక్షి జైన్, కేరళ సామాజికవేత్త, ఉపాధ్యాయుడు సదానంద్ రాజ్యసభ సభ్యులుగా నామినేట్ అయ్యారు.
- భారత రక్షణ పరిశోధన, అభివృద్ధి సంస్థ (డీఆర్‌డీవో), భారత వైమానిక దళం సంయుక్తంగా పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో తయారుచేసిన 'అస్త్ర' క్షిపణి పరీక్షలు విజయవంతం అయ్యాయి. గగన తలం నుంచి గగనతలంలోని లక్ష్యాల్ని చేధించగల 'అస్త్ర'ను సుఖోయ్-ఎంకేఐ యుద్ధ విమానంతో ఒడిశా తీరంలో ప్రయోగించారు. అత్యంత అధునాతన గైడెన్స్, నావిగేషన్ వ్యవస్థలున్న ఈ క్షిపణి, 100కిలోమీటర్లకు మించిన లక్ష్యాలను ధ్వంసం చేయగలదు.
- మరాఠా పాలకులు నిర్మించిన అసాధారణ కోట, సైనిక వ్యవస్థను సూచించే 'మరాఠా మిలిటరీ ల్యాండ్‌స్కేప్స్'ను యునెస్కో ప్రపంచ వారసత్వ జాబితాలో చేర్చినట్టు ఎక్స్‌లో ప్రకటించింది.
- సమానత్వ సాధనే బాబాసాహెబ్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగ లక్ష్యమని భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ భూషణ్ రామకృష్ణ గవాయ్ అన్నారు.
- 'విష్ణు' అనే ఈ శక్తివంతమైన కొత్త హైపర్ సోనిక్ క్షిపణి పరీక్షకి భారతదేశం సిద్ధమవుతోంది. ఏ రాడార్ వ్యవస్థ దీనిని ట్రాక్ చేయలేదు. ఏ వాయు రక్షణ వ్యవస్థ దానిని ఆపలేదు. ఇది మాక్ 10 గరిష్ట వేగాన్ని కలిగి ఉంటుంది.
- తమిళనాడు విల్లుపురం జిల్లాలోని సెంజి కోటను ప్రపంచ వారసత్వ సంపదగా యునెస్కో గుర్తించింది.
- గూగుల్ ఏఐ టూల్ జెమినీ తాజా వెర్షన్ ఇకపై భారతీయ యూజర్లందరికీ అందుబాటులోకి రానుంది.
- విండ్‌హోక్‌లో జరిగిన కార్యక్రమంలో ది మోస్ట్ ఏన్షియంట్ వెల్‌విట్షియా మిరాబిలిస్ అవార్డును నమీబియా అధ్యక్షురాలు నెటుంబో ప్రధాని మోదీకి బహూకరించారు.
- ఆసియాలోనే అత్యంత వృద్ధ ఏనుగు **వత్సల** మధ్య ప్రదేశ్‌లోని పన్నా టైగర్ రిజర్వ్‌లో చనిపోయింది.

## విద్య, ఉద్యోగ సమాచారం




**ఐఐటీ ఢిల్లీలో ఆన్‌లైన్ హెల్త్‌కేర్‌లో ఎగ్జిక్యూటివ్ కోర్సు.**

ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (IIT) ఢిల్లీ విభిన్న డొమైన్‌లలో ఆన్‌లైన్ కోర్సులను ప్రవేశపెట్టింది. వీటిలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఇన్ హెల్త్‌కేర్‌లో సమగ్ర ఆన్‌లైన్ ఎగ్జిక్యూటివ్ ప్రోగ్రామ్ ఒకటి. ఈ ఏడాది నవంబర్ 1 నుంచి ఈ కోర్సు ప్రారంభంకానుంది. వైద్యులు, ఇంజనీర్లు, డేటా సైంటిస్టులు, మెడ్-టెక్ వ్యవస్థాపకులు వంటి నిపుణులకు పరిశ్రమ సంబంధిత AI నైపుణ్యాలను అందించడం ద్వారా హెల్త్ కేర్, సాంకేతికత మధ్య అంతరాన్ని తగ్గించడానికి ఈకోర్సు ప్రయత్నిస్తుంది.

**ఆన్‌లైన్ దరఖాస్తులు జూలై 31, 2025 వరకు**

ఈ ప్రోగ్రామ్‌కు ఆన్‌లైన్ దరఖాస్తులు జూలై 31, 2025 వరకు స్వీకరిస్తారు. ఆసక్తి కలిగిన వారు IIT ఢిల్లీ జజ్బూ పోర్టల్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు. eVIDYA ప్లాట్‌ఫామ్‌లో భాగంగా ఐఐటీ ఢిల్లీ కంటిన్యూయింగ్ ఎడ్యుకేషన్ ప్రోగ్రామ్ కింద ఈ కోర్సును తీసుకువచ్చింది. క్లినికల్ డేటాసెట్‌లను ఉపయోగించి సైద్ధాంతిక బోధన, ఆచరణాత్మక అనుభవాల మిశ్రమం ద్వారా అనువర్తిత అభ్యాసాన్ని పెంపొందించడము దీని ప్రధాన లక్ష్యం.

**ఆన్‌లైన్ ఎగ్జిక్యూటివ్ ప్రోగ్రామ్ వివరాలు..**

ఈ కోర్సు వ్యవధి 6 నెలలు. తరగతులు ఆన్‌లైన్‌లో వారాంతాల్లో నిర్వహిస్తారు. ప్రోగ్రామ్ ఫీజు రూ.1,20,000 తోపాటు 18% GST చెల్లించవల్సి ఉంటుంది.

**ఈ కోర్సు ఎవరు అభ్యసించవచ్చు..?**

ఆన్‌లైన్ ఎగ్జిక్యూటివ్ ప్రోగ్రామ్ ఆరోగ్య సంరక్షణలో హెల్త్, టెక్నాలజీ సమన్వయంతో పనిచేయాలని కోరుకునే విస్తృత శ్రేణి నిపుణుల కోసం రూపొందించారు. హెల్త్‌కేర్ ప్రాక్టీషనర్, క్లినిషియన్ లేదా ఎలాంటి కోడింగ్ లేదా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌లో పూర్వ నేపథ్యం లేనివారు కూడా అభ్యసించవచ్చు. AI అనువర్తనాలను మెడిసిన్‌లో




అన్వేషించడానికి ఆసక్తి ఉన్న వారు ఎవరైనా దరఖాస్తు చేసుకోవచ్చు. ఆరోగ్య-సాంకేతిక ఆవిష్కరణలు, బయోమెడికల్ కంప్యూటింగ్‌లో ఇంజనీర్, డేటా అనలిస్ట్, అకడమిక్ రీసెర్చర్లు కూడా పాల్గొనవచ్చు. వ్యాపారం లేదా ఉత్పత్తులలో AI-ఆధారిత పరిష్కారాలను చేర్చాలని చూస్తున్న మెడ్-టెక్ వ్యవస్థాప కులు, ఆరోగ్య సంరక్షణ స్టార్టప్ వ్యవస్థాపకులు అభ్యసించవచ్చు.

**పదోతరగతి ప్రశ్నపత్రంలో పలు మార్పులు**

ఆంధ్రప్రదేశ్‌లో 2025-26 విద్యా సంవత్సరానికి పదోతరగతి పబ్లిక్ పరీక్షల ప్రశ్నపత్రంలో పలు మార్పులు చోటు చేసుకోకున్నాయి. విద్యార్థుల్లోని సృజనాత్మకత పరిశీలించేలా ప్రశ్నాపత్రంలో మార్పులు చేస్తారు. గత కొన్నేళ్లుగా పదో తరగతి, ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల్లో సీబీఎస్ఈ బోర్డుతో పోల్చితే రాష్ట్ర బోర్డుల్లో ఉత్తీర్ణత తక్కువగా నమోదు అవుతోంది. దీనిపై ఇటీవల కేంద్ర విద్యాశాఖ ఆయా రాష్ట్రాలకు పలు సూచనలు చేసింది. పదో తరగతి ఫలితాల్లో గణనీయంగా ఫెయిలౌతున్న వారి సంఖ్య ఆంధ్రప్రదేశ్‌లోనూ ఉన్నట్లు కేంద్ర విద్యాశాఖ గుర్తించింది. ప్రశ్నపత్రాలను సైతం పరిశీలించిన కేంద్రం వీటిల్లో సారుప్యత ఉండాలని సూచించింది. ఈ మేరకు ప్రశ్నపత్రాల్లో చేయాల్సిన మార్పులపై రాష్ట్రానికి ఈ సూచనలు చేసింది.

- పదో తరగతి భాషేతర సబ్జెక్టుల్లో ఆబ్జెక్టివ్ తరహా ప్రశ్నల్లో విద్యార్థులను ఆరు రకాలుగా పరీక్షించనున్నారు. పరిజ్ఞానం, అవగాహన, విశ్లేషణ, సృజనాత్మకత, అప్లికేషన్, ఎవాల్యూయేషన్‌ను పరిశీలించేలా ప్రశ్నలు ఇస్తారు.
- అలాగే ప్రశ్నల్లో దీర్ఘ, చిన్న, చాలా చిన్న సమాధానం రాసేలా మార్పు చేయనున్నారు. వీటికి ఎంత వెయిటేజీ ఇవ్వాలనే దానిపై విద్యాశాఖ నిర్ణయం తీసుకోనుంది.
- భాష సబ్జెక్టులకు మాత్రం.. భాషా అంశాలపై పరిజ్ఞానం, గ్రహణశక్తి, వ్యక్తీకరణ, ప్రశంసల విభాగాలుగా ఆబ్జెక్టివ్ ప్రశ్నలు ఉంటాయి. ఇందులో ప్రశ్నలు మాత్రం భాషేతర, భాష సబ్జెక్టులకు ఒకే విధంగా ఉంటాయి.
- గతంలో బహుళ ఐచ్చిక ప్రశ్నలు ఉండగా వీటిని తొలగించారు. వీటి స్థానంలో ఒక్క మార్కు ప్రశ్నలు తీసుకొస్తున్నారు.

ఏపీలో ఎన్‌సీఈఆర్టీ సిలబస్ అమలు చేస్తున్నందున ప్రశ్నపత్రాల రూపకల్పనలోనూ ఈ మార్పు చేయాలని విద్యాశాఖ నిర్ణయించింది.

**తెలంగాణ టెట్ హాల్‌టికెట్లు విడుదల**

ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టీజీ టెట్ 2025) జూన్ 18వ తేదీ నుంచి 30వ తేదీ వరకు నిర్వహించేందుకు పాఠశాల విద్యాశాఖ ఏర్పాట్లు చేస్తోంది. ఈ పరీక్షలకు సంబంధించిన హాల్‌టికెట్లు తాజాగా విడుదలయ్యాయి. అభ్యర్థులు అధికారిక వెబ్‌సైట్ https://tgtet.apton-line.in/ ద్వారా డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.

పేపర్-1, పేపర్-2గా ఈ టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ నిర్వహించనున్నారు. ఇప్పటికే సబ్జెక్టుల వారీగా పరీక్ష తేదీల షెడ్యూల్ విడుదల చేసింది. ఆయా తేదీల్లో ప్రతి రోజు ఉదయం 9 గంటల నుంచి 11 గంటల వరకు మొదటి షిఫ్ట్, మధ్యాహ్నం 2 గంటల నుంచి 4.30 గంటల వరకు రెండో షిఫ్ట్ జరిగేలా ప్రణాళిక రూపొందించారు. పరీక్షలు ముగిసిన తర్వాత ప్రిలిమినరీ ఆన్సర్ కీ విడుదల చేస్తారు. అనంతం ఫైనల్ కీ, జులై 22న టీజీ టెట్ రిజల్ట్స్ (జూన్ సెషన్) విడుదల చేయనున్నారు.